
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. యాకోబు వివాహము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 1

## అధ్యాయము 1: యాకోబు వివాహము

ఆదికాండము 29:1-30

**ఉద్దేశము/లక్ష్యము**: మనము ఇతరులకు అబద్ధాలు చెప్పి మోసం చేస్తే, మనకు కూడా అదే విధముగా జరుగుతుంది అని బోధించుట.

**ముఖ్యాంశము**: నిరాశ - మీరు వేసవి సెలవులలో కొడైకెనాల్ వెళ్లాలి అని ప్లాన్ చేశారు అనుకోండి. మీ తమ్ముడికి చెట్టు మీద నుండి పడి చేయి విరిగింది అనుకుందాము. మీ ప్రయాణం ఆగిపోయింది, అప్పుడు మీకు ఎలా అనిపిస్తుంది? మీ ఫ్రెండ్స్ తో కలిసి లంచ్ కి బయటకు వెళ్ళాలి అనుకున్నారు, కానీ జ్వరం రావడం వల్ల వెళ్లలేక పోతే ఎలా ఉంటుంది? కొన్నిసార్లు చాలా చిన్న విషయాలకు నిరాశ చెందుతుంటాము. యాకోబు తన జీవితంలో ఎదుర్కొనిన భయంకరమైన, ఎంతో నిరాశతో కూడిన ఒక సంఘటన గురించి ఈ రోజు చూద్దాము.

**గతవారము**: యాకోబు తన ఇంటి నుండి ఎందుకు పారిపోవలసి వచ్చింది? దూరములో ఉన్న రిబ్కా సహోదరుడైన లాబాను దగ్గరకు యాకోబును పంపివేశారు. మార్గము మధ్యలో బేతేలు అనే స్థలము దగ్గర యాకోబు ఆగాడు. రాత్రి కలలో దేవుడు యాకోబుతో మాట్లాడినట్లు చూశాము. యాకోబుకు కలలో ఏమి కనిపించింది? నిచ్చెన మీద ఎవరు ఎక్కి దిగుతున్నారు? నిచ్చెన కొనకు పైగా నిలిచి యాకోబుతో ఎవరు మాట్లాడారు? యాకోబు యొక్క మోసము, అబద్ధాలు దేవుని దయను పొందకుండా అడ్డంగా ఉన్నాయి, కానీ యాకోబు పాపములను క్షమించి దేవుడు అతనికి తన ప్రేమను చూపాడు. అబ్రాహాముతో చేసిన వాగ్దానములను యాకోబుకు దేవుడు గుర్తు చేశాడు. ప్రభువు యాకోబుతో - "నేను నీకు తోడై యుండి, నీవు వెళ్ళు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరల రప్పించెదను. నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువను" అని వాగ్దానము చేశాడు.

ప్రభువు తనకు తోడుగా ఉన్నందుకు యాకోబు ఎంతగానో సంతోషించాడు.

**యాకోబు రాహేలును కలుసుకొనుట**:

యాకోబు హారాను ప్రాంతము సమీపంలోనికి వచ్చాడు. అతడు ఇంకా ఊరి బయట ఉన్నప్పుడే పొలము, అందులో ఒక బావి కనిపించింది. అక్కడ గొర్రెల మందలు పడుకొని ఉన్నాయి. కాపరులు మందలకు ఆ బావి నీళ్లు పెట్టేవారు. ఆ బావి మీద ఒక పెద్ద రాయి మూత వేసి ఉంది. యాకోబు అక్కడ వారిని చూసి మీరు ఎక్కడివారు అని అడిగినప్పుడు వారు మేము హారాను వారము అని సమాధానమిచ్చారు. నాహోరు కుమారుడైన లాబాను మీకు తెలుసా అని యాకోబు వారిని అడుగగా వారు మాకు తెలుసు అని చెప్పారు. వారు యాకోబుతో - "లాబాను కుమార్తె అయిన రాహేలు గొర్రెల వెంట వచ్చుచున్నది" అని చెప్పారు.

రాహేలు గొర్రెలు కాస్తుండేది. మందలన్నీ అక్కడకు కూడి వచ్చినప్పుడు బావి మీదనుండి ఆ రాతిని పొర్లించి, గొర్రెలకు నీళ్లు పెట్టి తిరిగి బావి మీద రాతిని దాని చోట ఉంచుతాము అని అక్కడి గొర్రెల కాపరులు యాకోబుకు చెప్పారు. రాహేలు తన గొర్రెలను తోలుకుని ఆ బావి దగ్గరకు రాగానే యాకోబు లేచి దగ్గరకు వెళ్ళి బావి మీద నుండి రాతిని పొర్లించి గొర్రెలకు నీళ్లు పెట్టాడు. ఒక కొత్త వ్యక్తి తన గొర్రెలకు నీరు పెట్టడం చూచి రాహేలు ఎంతో ఆశ్చర్యపడి ఉండవచ్చు. తరువాత యాకోబు రాహేలును ముద్దు పెట్టుకుని గట్టిగా ఏడ్చాడు. యాకోబు తాను ఆమె తండ్రి బంధువుడను అని రాహేలుతో చెప్పినప్పుడు ఆమె పరుగెత్తి పోయి తన తండ్రితో ఆ విషయం చెప్పింది. ప్రభువు తనతో ఉండి సరియైన స్థలమునకు నడిపించినందుకు యాకోబు హృదయము కృతజ్ఞతతో నిండిపోయింది. లాబాను తన సహోదరి కుమారుడైన యాకోబు సమాచారము వినినప్పుడు అతనిని ఎదుర్కొనుటకు పరుగెత్తుకొని వచ్చాడు. లాబాను యాకోబును కౌగలించుకొని, ముద్దు పెట్టుకొని తన ఇంటికి తీసుకొని వెళ్ళాడు. యాకోబు ఆ ఇంటిలో ఒక

నెల దినములు నివసించాడు.

**యాకోబు రాహేలును ప్రేమించుట:**

యాకోబు ఆ నెల దినములు వారి ఇంటిలో ఎన్నో పనులు చేసి ఉండవచ్చు. లాబాను యాకోబు చేస్తున్న పనికి జీతం ఇవ్వాలి అనుకున్నాడు. నీకెంత జీతము కావలెనో చెప్పుమని లాబాను యాకోబును అడిగాడు. లాబానుకు ఇద్దరు కుమార్తెలు - పెద్ద కుమార్తె పేరు లేయా, చిన్న కుమార్తె పేరు రాహేలు. యాకోబు రాహేలును ప్రేమించాడు. రాహేలు అందమైనది గనుక ఆమెను వివాహం చేసుకోవాలనే కోరిక యాకోబుకు కలిగింది. రాహేలును వివాహము చేసుకోవాలంటే లాబానుకు ధనము ఇవ్వాలి అని యాకోబుకు తెలుసు. ఆ దినములలో ఆ దేశములో పెండ్లికుమారుడు పెండ్లికుమార్తె తండ్రికి ధనము ఇచ్చి ఆమెను వివాహము చేసికొనుట ఆచారము. కానీ యాకోబు దగ్గర ధనము లేదు గనుక రాహేలు కోసము ఏడు సంవత్సరములు నీ దగ్గర పని చేస్తాను అని లాబానుకు చెప్పాడు. అప్పుడు లాబాను - "ఆమెను అన్యులకు ఇచ్చుట కంటె నీకు ఇచ్చుట మేలు నా యొద్ద ఉండుము" అని చెప్పాడు. యాకోబు రాహేలును ప్రేమించడం వలన అతడు ఎంతో సంతోషంగా పని చేయసాగాడు. లాబాను కూడా యాకోబు పనికి సంతోషించాడు. లాబాను దురాశ కలిగిన వాడు గనుక జీతము లేకుండానే యాకోబు పని చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉన్నాడు.

**యాకోబు మోసపోవుట:**

ఏడు సంవత్సరములు పూర్తి అయిన తరువాత రాహేలును తనకు భార్యగా ఇవ్వమని యాకోబు లాబానును అడిగాడు. అప్పుడు లాబాను ఆ స్థలములో నున్నమనుష్యులందరినీ పోగుచేసి విందు ఏర్పాటు చేశాడు. తూర్పు దేశములో పెండ్లి కుమార్తెను అలంకరించిన తరువాత ముఖము కనబడకుండా ముసుగు కప్పుతారు. ఆ విందు ముగిసిన తరువాత ఇంటికి వెళ్లి, పెండ్లికుమార్తె ఆ ముసుగును తీసివేసినప్పుడు అందరూ ఆమెను చూస్తారు.

పెండ్లికుమార్తె ముఖము కొంచెం కూడా కనిపించకుండా మందంగా ఉన్న బట్టతో ముసుగు కప్పారు. వివాహమై ఇంటికి వెళ్ళిన తరువాత ఆ ముసుగు తీసివేయాలి, కాని ఆ రాత్రి చీకటిలో యాకోబు ఇంటికి వెళ్ళిన తరువాత కూడా ఆమె ముఖాన్ని చూడలేకపోయాడు.

మరుసటి రోజు ఉదయం యాకోబు తన జీవితంలో అతి పెద్ద షాక్ (దిగ్భ్రాంతి)ని ఎదుర్కొన్నాడు. తాను వివాహము చేసుకున్నది రాహేలు అక్క లేయాను అని తెలుసుకున్నాడు. యాకోబు ఎంత భయపడి ఉంటాడో మనము ఊహించలేము. యాకోబు రాహేలును ప్రేమించాడు కానీ లేయాను ప్రేమించలేదు. యాకోబుకు ఎంతో బాధ, కోపం కలిగింది. యాకోబుకు తన జీవితంలో ఎదురైన అతిపెద్ద నిరాశ ఇదే కావచ్చు.

**యాకోబు కోపపడుట:**

అలా ఎందుకు జరిగింది యాకోబుకు అర్థం కాలేదు. లేయా,రాహేలు కలసి మోసము చేశారా? లేదు, రాహేలు కూడా యాకోబుతో వివాహము జరగనందుకు బాధపడింది. యాకోబు మామ అయిన లాబాను అంతా చేశాడు. యాకోబు ఎంతో కోపముతో లాబాను దగ్గరకు వెళ్ళి - "నీవు నాకు చేసిన పని ఏమిటి? రాహేలు కోసమేగదా నీకు కొలువు చేసితిని ఎందుకు నన్ను మోసపుచ్చితివి ?" అని అడిగాడు. అందుకు లాబాను - "పెద్ద దానికంటె ముందుగా చిన్నదానిని ఇచ్చుట మా దేశ మర్యాద కాదు" అని చెప్పాడు. అటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు లాబాను ముందుగానే యాకోబుకు చెప్పాలి కదా! ఎందుకు యాకోబును మోసం చేశాడు? లాబాను ఎంతో ధనాపేక్ష గలవాడు గనుక యాకోబుకు ఎటువంటి జీతము ఇవ్వకుండా పని చేయించుకోవాలి అనుకున్నాడు. తిరిగి లాబాను యాకోబుతో - "నీవింకను ఏడు సంవత్సరములు నాకు కొలువు చేసినయెడల అందుకై ఆమె(రాహేలు)ను కూడా నీకిచ్చెదను" అని చెప్పాడు. ఎలాంటి జీతం తీసుకోకుండా ఏడు సంవత్సరములు యాకోబు పని చేశాడు. ఇంకా ఏడు సంవత్సరములు రాహేలు కోసం జీతం లేకుండా పని చేయమని లాబాను అడిగాడు. ఏడు రోజుల తరువాత యాకోబుకు రాహేలుతో వివాహం జరిగింది, కానీ ఆమె కోసం మరొక ఏడు సంవత్సరములు పని చేయవలసి వచ్చింది. యాకోబుకు లేయా, రాహేలు ఇద్దరు భార్యలు.

**సందేశము:**

యాకోబును గురించి ఆలోచించినప్పుడు ఎంతో బాధ కలుగుతుంది కదూ! అతడు ఎంతో నిరాశ చెంది ఉంటాడు. లాబాను మోసముతో రాహేలు బదులు లేయాతో యాకోబుకు వివాహము జరిపించాడు. లాబాను స్వార్థము,చెడుతనము గలవాడని మనము అర్థం చేసుకోవచ్చు. యాకోబుతో పని చేయించుకుని ధనవంతుడు కావాలి అనుకున్నాడు గాని

యాకోబును గురించి ఆలోచించలేదు. ఏశావు వలె నటించి దృష్టి మాంద్యం గల తండ్రియైన ఇస్సాకును యాకోబు ఎలా మోసం చేశాడు గుర్తుంది కదా! తాను చేసిన విధంగానే ఇప్పుడు యాకోబుకు కూడా జరిగింది. లేయా రాహేలు వలె నటించి యాకోబును వివాహం చేసుకుంది. తాను మోసము చేసినప్పుడు ఇస్సాకు ఎలా బాధపడి ఉంటాడో యాకోబుకు అర్థమైంది. ఏశావు ఎందుకు తనను చంపాలి అనుకున్నాడో కూడా గ్రహించాడు. ఎవరూ తనను పట్టించుకోలేదు అనే భాద యాకోబును ఎంతో నిరాశపరచింది. ప్రభువు యాకోబును క్షమించినప్పటికి, తన తండ్రికి, అన్నకు చేసిన మోసం ఎంత బాధాకరమైనదో అతడు అనుభవించి గ్రహించేలా చేశాడు.

**అన్వయింపు**:

కొన్నిసార్లు ఇతరులకు బాధ, నిరాశ కలిగించే రీతిగా మనము ప్రవర్తిస్తుంటాము. అదే పరిస్థితులు వారి దగ్గర నుండి ఎదుర్కొన్నప్పుడు ఆ బాధ మనకు కూడా తెలుస్తుంది. శ్రేయ ఒక రోజు ఇంటిలో పూలకుండి పగలగొట్టింది. అది ఎవరికీ తెలియకుండా కనిపించకుండా దాచిపెట్టింది. వాళ్ళ అమ్మ అడిగినప్పుడు నాకు తెలియదు అని చెప్పింది. నిజం చెప్పకుండా వాళ్ళ అమ్మను మోసం చేసింది. తరువాత ఒకరోజు తన దగ్గర ఉన్న ఖరీదైన బొమ్మను స్నేహితురాలు అడిగితే ఇచ్చింది. ఆ స్నేహితురాలు దానిని పాడు చేసి ఎక్కడో పోగొట్టాను అని చెప్పింది, కానీ నిజం తెలుసుకున్న శ్రేయ ఎంతో బాధపడింది. వెంటనే తను కూడా తన తల్లి తో అలాగే చేశాను అన్న విషయం గుర్తుకు వచ్చింది. తన తల్లికి తాను చేసిన తప్పును వివరించి క్షమించమని అడిగింది. మనము చేసిన చెడు పనులు, ఇతరులు చేసినప్పుడు మనము బాధపడకూడదు, ఆశ్చర్య పడకూడదు. ఎందుకంటే మానవులందరి హృదయాలు మోసకరమైనవి గనుక ప్రతి ఒక్కరు అలాగే ప్రవర్తిస్తారు. అందుకే ప్రతి ఒక్కరికి యేసు క్షమాపణ అవసరము అని గ్రహించాలి. ఇతరులు మనలను ఎలా చూడాలి అని ఆశిస్తామో అదే విధంగా మనము ఇతరుల యెడల ప్రవర్తించాలి అని ప్రభువైన యేసు బోధించాడు. ఇతరులు మన పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలి అని ఆశిస్తే మనము కూడా వారియెడల అదే విధంగా ఉండాలి. మన స్నేహితులు మనతో ఎప్పుడూ నిజం చెప్పాలి అనుకుంటే మనము కూడా వారితో నిజమే చెప్పగలగాలి.

మీరు ఎప్పుడైనా అబద్ధాలు చెప్పి ఎవరినైనా మోసం చేశారా? అలా చేస్తే అది పాపము. యేసు పాపుల కొరకు సిలువపై తన ప్రాణం పెట్టాడు. పాపములు క్షమించమని మనము ప్రభువైన యేసుకు ప్రార్థించాలి. మన హృదయాలు పవిత్ర పరచబడి, మనము క్రైస్తవులమైతే ఎన్నడూ అబద్ధాలు చెప్పడానికి, మోసం చేయడానికి ఇష్టపడము.

**కంఠత వాక్యము**: మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి (లూకా 6:31).




ఈ టియారని కత్తిరించి తల పైన ఉన్న * గుర్తు దగ్గర అతికించండి.

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| త | బు | కు | మా | రు | డు | ర | ర | ప | ఆ | భి | ఆ |
| గొ | ర్రె | ల | కా | ప | రి | ఛ | రా | హే | లు | ఏ | భ |
| ర | య | భ | య | ఢ | శ | ర | ప | త | శ | త | ఆ |
| ఆ | ఢ | ఘ | ర | బు | శ | ర | స్వా | ర్థ | ము | ఘ | శ |
| ఆ | య | భ | త | బు | పెం | ప | భి | ఛ | ఘ | త | భి |
| త | ర | ఆ | ఛ | ఆ | డ్లి | ర | ఘ | ప | భ | ఛ | భి |
| భా | బు | ఛ | ప | ప | ఏ | ప | ఆ | య | ఢ | ఆ | ఛ |
| ర్య | సి | లు | వ | భి | భ | విం | లే | ఘ | ఢ | ఛ | ఏ |
| లు | ప | య | ఘ | ఘ | ఏ | దు | యా | బు | త | భ | భ |
| ఢ | ఛ | ఛ | బు | ఆ | ఏ | ఛ | ఏ | త | బు | త | ఆ |
| శ | ఆ | బు | శ | ర | ఢ | య | భ | ఢ | భ | శ | ఆ |
| ఛ | ఏ | శ | శ | య | ప | ఛ | భ | య | ర | త | ఘ |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. రాహేలు
2. గొర్రెలకాపరి
3. లేయా
4. పెండ్లి
5. కుమారుడు
6. విందు
7. భార్యలు
8. సిలువ
9. స్వార్థము